# ప్రజానేత కడియంను ఆశీర్వదించండి

**ముప్పారంలో ఎన్నికల ప్రచారంలో కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ కావ్య**

ధర్మసాగర్, నవంబర్ 17: ప్రజానేత కడియం శ్రీహరిని ఆశీర్వదించాలని కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య కోరారు. మండలంలోని ము ప్పారం గ్రామంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా కడియం శ్రీహరి మీ ముందు కు వచ్చారని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేసిన పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జడ్పీటీసీ పిట్టల శ్రీలత, సర్పంచ్ సమ్మక్క, ఎంపీటీసీ శ్రీనివాసు, డాక్టర్ కడియం దివ్య, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ధర్మసాగర్: ముప్పారంలో మాట్లాడుతున్న డాక్టర్ కడియం కావ్య

**ఇంటింటా ప్రచారం..**

ధర్మసాగర్: కడియం శ్రీహరి గెలుపు కోసం శుక్రవారం మండలంలోని రాయగూడెం గ్రామంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో, దేవునూర్, శాయిపేట, కరుణాపురం, ముప్పారం, తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో మొగిలి, మహేశ్, కుమార్, సుధాకర్, ప్రతాప్, సోమయ్య, శోభ, సుదర్శన్, సురేశ్ పాల్గొన్నారు.



పెద్దపెండ్యాలలో కడియంకు మద్దతు తెలుపుతున్న గ్రామ కుల సంఘాలు

**కడియం శ్రీహరికే సంపూర్ణ మద్దతు..**

ధర్మసాగర్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికే తమ సంపూర్ణ మద్దతును మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలోని రెడ్డి, కుమ్మరి, రజక, యా దవ, పద్మశాలీ, వడ్డెర, డక్కలి, మూన్నూరుకాపు, గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. మాజీ సర్పంచ్ తోట స్రవంతి, మాజీ ఎంపీటీసీ తోట నాగరాజు ఇంటి వద్ద శుక్రవారం కుల సంఘాలు ప్రత్యేక సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశంలో కడియం శ్రీహరికే మా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 30న నిర్వహించే ఎన్నికల్లో కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మానంలో పేర్కొన్నారు. ఆయా కుల సంఘాల అధ్యక్షుడు రాజ్‌కుమార్ యా దవ్, ఇంజపురి వెంకట్రాజం, బత్తిని రవీందర్‌గౌడ్, లక్కిరెడ్డి లింగారెడ్డి, భిక్షపతి పటేల్, జనార్దన్, సమ్మయ్య కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



రాయగూడెంలో ప్రచారం చేస్తున్న డీసీసీ జిల్లా డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

## సీఎం కేసీఆర్ బహిరంగ సభకు తరలిరావాలి

**వేలేరులో బీఆర్ఎస్ నాయకుల ప్రచార జోరు**



ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సరితారెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ యాదగిరి

వేలేరు, నవంబర్ 17: ఈ నెల 20న ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చాగల్లులో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, మండల కో ఆర్డినేటర్, కుడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు.. శుక్రవారం రెండో రోజూ ఎన్నికల ప్రచారాన్ని వేలేరులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్కరిని కలుస్తూ సీఎం సభకు తరలివచ్చి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

**పోలింగ్ బూత్‌ల పరిశీలన..**

ధర్మసాగర్, నవంబర్ 17 : మండలంలోని పెద్దపెండ్యాల, కరుణాపురం గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను కేంద్ర ఎన్నికల పర్యవేక్షణ అధికారి, ఐఏఎస్ రావీశ్ గుప్త శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. పెద్దపెండ్యాల జడ్పీఎస్ఎస్‌లో బూత్ నంబర్ 88 నుంచి 92 వరకు కరుణాపురం ప్రాథమిక పాఠశాలలో 93 బూత్‌లను పరిశీలించారు. ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిచనున్న నేపథ్యంలో ఆయన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల వద్ద కరంట్, నీటి వసతి ఉన్నాయా? అని స్థానిక ఎంపీడీవో జవహర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఆర్ఐ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కృష్ణమూర్తి ఉన్నారు.



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న కేంద్ర ఎన్నికల పర్యవేక్షణ అధికారి, ఐఏఎస్ రావీశ్ గుప్త

**Form C-1**

**Declaration about criminal cases**

(As per the Judjemnt Dated 25 th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil)no.536/2011 (Public intrest foundation&ors VS Union of India & Anr.)

Name and Adress of Candidate : **NARENDAR NANNAPUNENI**
**H.No:16-6-31, PERUKAWADA, KHILA WARANGAL, WARANGAL DISTRICT**

Name of the Political Party : **BHARAT RASHTRA SAMITHI**

Name of the Election : **GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

Name of The Constituency : **106-WARANGAL EAST**

I **NARENDAR NANNAPUNENI** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of The Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| **1.** | **1st ADDL.JFCM at Warangal** | **Crime No:644/2023 PS A.J.Mills Colony, Warangal** | **-PENDING-** | **Sec.153,188,323, 506 r/w 149 IPC, 127,127(A) RPA,77(1)RP. Allegations of provocation disobedience, voluntarily causing hurt criminal intimidation unlawful assembly, disturbance, pricing of pamphlets and expenditure during elections.** |
| **2.** | **1st ADDL.JFCM at Warangal** | **Crime No:482/2023 P.S. Inthezargunj, Warangal** | **-PENDING-** | **Sec. 143, 188,290,341 r/w 149 IPC 133 OREURPA Allegation of conducting Election Rally without permission by violating election laws.** |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| **-NA-** | **-NA-** | **-NA-** | **-NA-** |